




# తొలి సమయం

దిన పత్రిక

వాస్తవమే గమ్యం.. గమనం...

సంపుటి : 02 సంచిక : 150 సోమవారం 2-06-2025 ఎడిటర్ : వేముల అయోధ్య రాములు పేజీలు : 4 వెల : 5 రూ/..


## హామీలను అమలు చేస్తూ ప్రజల్లో విశ్వాసం నింపాలి: కేసీఆర్

హైదరాబాద్, జూన్ 1:



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం దినోత్సవం జూన్ 2 సందర్భంగా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. పార్లమెంటరీ పంథాలో కొట్లాడి స్వరాష్ట్రాన్ని సాధించుకున్నామని, ఉమ్మడి పాలనలో ఆగమైన తెలంగాణను స్వయం పాలనలో అభివృద్ధి చేసుకున్నామని తెలిపారు. సమస్త రంగాల్లో ప్రగతిని సాధిస్తూ, పదేండ్ల అనతికాలంలో తెలంగాణను దేశానికే ఆదర్శంగా నిలుపుకొన్నామని పేర్కొన్నారు. అదే స్ఫూర్తిని కొనసాగిస్తూ, అన్ని వర్గాల ప్రజల జీవన విధానం మరింత గుణాత్మకంగా సాగే దిశగా పాలనా ప్రాధాన్యతలను ఎంచుకొని అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి కేసీఆర్ సూచించారు. ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ప్రజల్లో విశ్వాసం నింపాలన్నారు.

# ఆపరేషన్ సిందూర్‌ను కూడా వదల్లేదు..

### మమతా బెనర్జీపై అమిత్‌షా ఫైర్



కోల్‌కతా: ముస్లింల ఓటు బ్యాంకు కోసమే ఆపరేషన్ సిందూర్ వక్ఫ్ సవరణ చట్టాన్ని పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ వ్యతిరేకిస్తున్నారని కేంద్ర హెూం మంత్రి అమిత్‌షా అన్నారు. ఆపరేషన్ సిందూర్‌కు వ్యతిరేకంగా మాట్లాడటం ద్వారా ఈ దేశంలోని తల్లులు, సోదరీమణులను అగౌరవపరుస్తున్నారని తప్పుపట్టారు. 2026 అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్ర మహిళలంతా ముఖ్యమంత్రికి, టీఎంసీకి గట్టి గుణపాఠం చెప్పాలన్నారు. ఆపరేషన్ సిందూర్‌ను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, బీజేపీ రాజకీయం చేస్తున్నాయని మమతాబెనర్జీ ఇటీవల ఆరోపించారు. కోల్‌కతాలోని నేతాజీ ఇండోర్ స్టేడియంలో బీజేపీ నేతలు, కార్యకర్తలను ఉద్దేశించి అమిత్‌షా ఆదివారం నాడు మాట్లాడుతూ, రాష్ట్రంలో రాబోయే ఎన్నికలు బెంగాల్ భవిష్యత్తును మాత్రమే కాకుండా జాతి భద్రతను నిర్ణయించే ఎన్నికలని అన్నారు. బంగ్లాదేశీయుల కోసం దేశ సరిహద్దులను మమతా బెనర్జీ తెరిచిపెట్టారని ఆరోపించారు. చొరబాటుదారులను రాష్ట్రంలోకి అనుమతిస్తున్నారని, వారిని అడ్డుకోవడం ఆమె వల్ల కాదని, ఒక్క బీజేపీ ప్రభుత్వం మాత్రమే ఆపని చేయగలదని చెప్పారు. సరిహద్దుల్లో బీఎస్ఎఫ్ ఆపరేషన్, కంచె కోసం భూములు కేటాయించమని అడిగినా ఆమె కేటాయించలేదని మండిపడ్డారు. అందువల్లే చొరబాట్లు కొనసాగుతున్నాయని ఆరోపించారు. 'అధికారం కోసం, ఓటు బ్యాంకు పెంచుకునేందుకు ఇవన్నీ చేస్తున్నారు. మీ తర్వాత మీ మేనల్లుడు సీఎం కావచ్చు. కానీ ఇదెంతమాత్రం కొనసాగనీయరాదు' అని అమిత్‌షా అన్నారు.

## ఆవిర్భావ దినోత్సవానికి ఘనంగా ఏర్పాట్లు

**నేడు పరేడ్ గ్రౌండ్‌లో వేడుకలు**

**ఉదయం 9.40గంటలకు ప్రారంభం**

**జాతీయ జెండా ఎగురవేయనున్న సీఎం**



**హైదరాబాద్/హైదరాబాద్ సిటీ, జూన్ 1:** తెలంగాణ రాష్ట్రం 12వ పడిలోకి అడుగుపెడుతున్న వేళ.. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. హైదరాబాద్‌లోని పరేడ్‌గ్రౌండ్స్‌లో సోమవారం ఉదయం 9.40 గంటలకు వేడుకలు ప్రారంభం కానున్నాయి. కార్యక్రమంలో సీఎం రేవంత్ జాతీయ జెండాను ఎగురవేస్తారు. తర్వాత జాతీయ గీతాన్ని, తెలంగాణ రాష్ట్ర గీతాలాపన, పోలీసుల గౌరవ వందనం, పరేడ్ ఉంటాయి. అనంతరం సీఎం ప్రసంగిస్తారు. పలు రంగాల్లో విశేష సేవలు అందించినవారికి పతకాలను అందిస్తారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన కవులు, కళాకారులు, ఇతర ప్రముఖులను సత్కరిస్తారు. డిసెంబర్ 9న సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ సందర్భంగా సీఎం చేసిన ప్రకటన మేరకు గూడ అంజయ్య, గద్దర్, బండి యాదగిరి, అందెశ్రీ, గోరటి వెంకన్న, సుద్దాల అశోక్‌తేజ, గొడిశాల జయరాజ్, పాశం యాదగిరి, ఎక్కా యాదగిరిలకు రూ.కోటి చెక్కు, ఫ్యూచర్‌సిటీలో 300 గజాల చొప్పున ఇంటి స్థలం పత్రాలను అందించనున్నారు. మరణించినవారికి సంబంధించి వారి కుటుంబ సభ్యులకు అందజేస్తారు.

# ప్రచారం కాదు, శత్రువుపై దృష్టిపెట్టండి : ఖర్గే



**బెంగళూరు:** ఆపరేషన్ సిందూర్ తర్వాత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ బహిరంగ సభల్లో చేస్తున్న ప్రసంగాలపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే స్పందించారు. ప్రస్తుతం ఎన్నికల ప్రచారాలకు ప్రధాని దూరంగా ఉంటూ శత్రువుపై దృష్టిసారించాలని సూచించారు.

బెంగళూరులో ఆదివారంనాడు మీడియాతో ఖర్గే మాట్లాడుతూ, ఆయన (మోదీ) ఇచ్చే ప్రతి ప్రకటనకు తాను స్పందించాలని అనుకోవడం లేదని చెప్పారు. అయితే ఇటీవల ఆయన ఇస్తున్న బహిరంగ ప్రకటనలు, రాజకీయాల కార్యకాలాపాలను దృష్టిలో ఉంచుకుని తాను ఒక సూచన చేస్తున్నానని అన్నారు. ప్రస్తుతానికి కొంతకాలం ఆయన ఎన్నికల ప్రచారాలకు దూరంగా ఉంటూ దేశంపై దృష్టి సారించాలని అన్నారు. సైన్యానికి పూర్తి స్వేచ్ఛనిచ్చామంటూ గతంలో చెప్పిన ప్రధాని మోదీ ఇప్పుడు అంతా తానే చేశానని చెప్పుకోవడం ఏమిటిని ప్రశ్నించారు. సొంత గొప్పలు చెప్పుకోవడం మంచిది కాదన్నారు. దానికి బదులుగా శత్రువుపై దృష్టి సారించాలని సూచించారు. సాయుధ బలగాలకు తమ పూర్తి సహకారం ఉంటుందని ఖర్గే చెప్పారు. ఆపరేషన్ సిందూర్‌కు సంబంధించిన తాజా పరిణామాలపై మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రతినిధి బృందం కన్సల్టేషన్స్ కోసం విదేశాలకు వెళ్లిందని చెప్పారు. వాళ్లు వచ్చేంత వరకూ ఆ వివరాలు మాట్లాడటం సరికాదని అన్నారు.

# రష్యా గడ్డ మీది నుంచే రష్యాపై భీకర దాడులు

### ఎయిర్‌బేసలే లక్ష్యంగా ఉక్రెయిన్ డ్రోన్ల బీభత్సం

కీవ్, జూన్ 1: ఉక్రెయిన్‌ను వారంరోజుల్లో చుట్టేస్తామంటూ మూడేళ్ల క్రితం యుద్ధానికి దిగిన రష్యాకు ఆదివారం పెద్ద దెబ్బ తగిలింది. ఈ యుద్ధం 1,192వ రోజుకు చేరుకోగా.. 'ఆపరేషన్ వెబ్' పేరుతో రష్యా గడ్డ మీది నుంచే ఉక్రెయిన్ జరిపిన డ్రోన్ దాడుల్లో రష్యాలోని నాలుగు ఎయిర్‌బేసలు టార్గెట్ అయ్యాయి. 18 నెలలుగా ఆ ఆపరేషన్‌ను వ్యూహాత్మకంగా కొనసాగించి, ట్రక్కుల్లో రష్యాకు డ్రోన్లను పంపిన ఉక్రెయిన్.. ఆధునిక యుద్ధతంత్రంలో తనదైన ముద్రవేస్తూ రిమోట్ కంట్రోళ్లతో ఆకస్మిక దాడులు జరిపింది. ఈ దాడుల్లో 41 రష్యా యుద్ధ విమానాలను బుల్లి డ్రోన్లు(ఎఫ్‌పీవీ కామికాజి) తుత్తునియలు చేశాయి. ఉక్రెయిన్ సరిహద్దుల నుంచి 700 కిలోమీటర్లు మొదలు.. 4వేలకు పైగా కిలోమీటర్ల దూరంలో ఉండే నాలుగు ఎయిర్‌బేసలు బెలాయా, డియాగిలెవ్, ఒలేన్యా, ఇవానోవోపై ఆదివారం ఉదయం ఉక్రెయిన్ ముప్పేట దాడులు చేసింది. వీటిల్లో బెలాయా ఎయిర్‌బెస్ ఉక్రెయిన్ సరిహద్దులకు 4 వేలకు పైగా కిలోమీటర్ల దూరంలో ఉండే ఇర్కుట్స్క్ రీజియన్‌లో ఉండడం గమనార్హం..!"రష్యాపైఉక్రెయిన్‌దీర్ఘశ్రేణి క్షిపణుల, డ్రోన్లను ఉపయోగించుకోవచ్చు" అంటూ పాశ్చాత్య దేశాల నుంచి అనుమతి వచ్చిన వెంటనే.. రష్యా అవాక్కయ్యేలా ఉక్రెయిన్ క్షిపణులతో కాకుండా.. ఆ దేశ గడ్డ మీద నుంచే చిన్న డ్రోన్లతో దాడులు జరపడం గమనార్హం..!

## జీహెచ్‌ఎంసీ అత్యవసర బృందాల..

# టెండర్ నోటిఫికేషన్ రద్దు చేయాలి

- స్థానిక కాంట్రాక్టర్లకు అన్యాయం జరిగేలా, ప్రజాధనం వృథా అయ్యేలా నిబంధనలు
- రెండు సంస్థలకు లబ్ధి చేకూర్చేలా అధికారుల యత్నం
- వారిపై చర్యలు తీసుకోవాలి - డివిజన్ల వారీగా టెండర్లు : కవిత - సీఎం రేవంత్‌రెడ్డికి బహిరంగ లేఖ



**హైదరాబాద్, జూన్ 1:** గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) పరిధిలో వర్షాకాల అత్యవసర, తక్షణ మరమ్మతు బృందాలకు సంబంధించిన టెండర్ నోటిఫికేషన్‌ను రద్దు చేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత.. ప్రభుత్వాన్ని కోరారు. డివిజన్ల వారీగా తిరిగి టెండర్లు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డికి ఆదివారం ఆమె బహిరంగ లేఖ రాశారు. స్థానిక కాంట్రాక్టర్లకు అన్యాయం జరిగేలా, ప్రజాధనం వృథా అయ్యేలా టెండర్ నిబంధనలున్నాయని, తమకు నచ్చిన సంస్థలకు పనులు కట్టబెట్టేలా అధికారులు వ్యవహరిస్తున్నారని లేఖలో కవిత ఆరోపించారు. డివిజన్ల వారీగా టెండర్లు పిలిస్తే.. 150 మంది కాంట్రాక్టర్లకు ఉపాధి కలుగుతుందన్నారు. కానీ, జోన్‌ల వారీగా టెండర్లు పిలవడంతో తొమ్మిది టెండర్లు మాత్రమే దాఖలు చ్టేస అవకాశం లభించిందని, వాటిని కూడా రెండు సంస్థలకే కట్టబెట్టే ప్రయత్నం జరుగుతోందని పేర్కొన్నారు. పైగా, ఈ పనులు చేపట్టేందుకు వినియోగించే వాహనాల్లో కొన్ని ప్రత్యేక ఏర్పాట్లు ఉండాలన్న నిబంధన ఉందని, కానీ.. అలాంటి వాహనాలు విక్రయించే డీలర్లు హైదరాబాద్‌లో ఇద్దరే ఉన్నారని తెలిపారు. స్థానిక కాంట్రాక్టర్లకు వాహనాలు సరఫరా చేసేందుకు ఆయా డీలర్లు సమ్మతి తెలపకపోవడంతో.. వారు కర్ణాటక డీలర్ల నుంచి ఎంవోయూ తీసుకొని టెండర్లలో పాల్గొన్నారని చెప్పారు. అయితే ఆ కాంట్రాక్టర్లు ఎంవోయూ ఫిజికల్ కాపీలు సమర్పించేందుకు జీహెచ్ఎంసీ అధికారులు సమయం ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారని తెలిపారు. ఫిజికల్ కాపీలు సమర్పించలేదనే సాకు చూపించి స్థానిక కాంట్రాక్టర్లను టెండర్లలో అనర్హులుగా నిర్ణయించి.. ముందే ఒప్పందం కుదుర్చుకున్న రెండు సంస్థలకు లబ్ధి చేకూర్చేందుకు కొందరు అధికారులు ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోందన్నారు. వర్షాకాల అత్యవసర, తక్షణ మరమ్మతు పనుల కోసం గతంలో వినియోగించిన వాహనాల ద్వారా రెండు, మూడు క్యూబిక్ మీటర్ల మెటీరియల్‌ను తరలించే అవకాశం ఉండేదని కవిత గుర్తు చేశారు. కానీ, ఇప్పుడు జీహెచ్ఎంసీ జారీ చేసిన టెండర్ నోటిఫికేషన్‌లో పేర్కొన్న ఏర్పాట్లు ఒక విదేశీ కంపెనీకి చెందిన వాహనాలకు మాత్రమే ఉందన్నారు. ఆ వాహనాల్లో ఒక క్యూబిక్ మీటర్ మెటీరియల్‌ను తరలించడం కూడా సాధ్యం కాదని మీడియా కథనాల ద్వారా తెలుస్తోందన్నారు. పైగా, ఇందుకోసం గతంలో వ్యయమైన రూ.5.40 కోట్లు రెట్టింపయి రూ.11.25 కోట్లకు చేరిందని తెలిపారు. దీంతో ఏటా రూ.5.85 కోట్ల ప్రజాధనం అదనంగా ఖర్చు చేయాల్సి ఉంటుందన్నారు. మునిసిపల్ శాఖను ముఖ్యమంత్రే చూస్తున్నందున.. ఆ శాఖ పరిధిలోని జీహెచ్ఎంసీ టెండర్లలో తెలంగాణ బీసీ కాంట్రాక్టర్లకు అన్యాయం జరగకుండా చర్యలు చేపట్టాలని లేఖలో కవిత కోరారు. టెండర్ల పేరుతో ప్రజాధనం దుర్వినియోగం చేసేందుకు యత్నిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# మావోయిస్టులపై మారణహోమం ఆపాలి

- మోదీ, అమిత్ షాకు మానవత్వం లేదు
- కార్పొరేట్లకు ఖనిజ సంపద దోచిపెట్టేందుకే 'కగార్' - టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్
- ఆపరేషన్ కగార్ నిలిపివేతకు 14న లెఫ్ట్ పార్టీల ధర్నా - మద్దతు ప్రకటించిన కాంగ్రెస్, బీఆర్ఎస్



**హైదరాబాద్ సిటీ, జూన్ 1:** మావోయిస్టులపై మారణ హోమం నిలిపివేయాలని టీపీసీసీ అధ్యక్షుడు బి.మహేశ్ కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు. ఆపరేషన్ కగార్‌కు వ్యతిరేకంగా ఆదివారం శాంతి చర్చల కమిటీ ఆధ్వర్యంలో సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, పౌర హక్కుల నేతల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రధాని మోదీ, కేంద్ర హెూంమంత్రి అమిత్‌షాలకు కనీస మానవత్వం కూడా లేదని విమర్శించారు. ఛత్తీసగఢ్, జార?ండ్ రాష్ట్రాల్లోని అత్యంత విలువైన ఖనిజ సంపదను కార్పొరేట్లకు కట్టబెట్టేందుకు ఆదివాసీలు, వారికి అండగా నిలిచిన మావోయిస్టుల నిర్మూలనకు కేంద్రం పూనుకున్నదని ఆరోపించారు. మావోయిస్టు సిద్ధాంతాలను తాను అంగీకరించకపోయినా, సమ సమాజ స్థాపన కోసం సర్వం తాగ్యం చేసిన నంబాల కేశవరావు మరణం బాధాకరమని విచారం వ్యక్తం చేశారు. వ్యక్తులను చంపగలరే గానీ, సిద్ధాంతాలను నిర్మూలించలేరని కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ చెప్పారని గుర్తు చేశారు. శాంతి చర్చల కమిటీ చేపట్టే కార్యాచరణకు కాంగ్రెస్ పార్టీ మద్దతు ఉంటుందని మహేశ్ చెప్పారు. ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్ మాట్లాడుతూ ఆపరేషన్ సిందూర్‌ను ట్రంప్ జోక్యంతో నిలిపిన వారు దేశ పౌరులపై మారణ హెూమం సాగిస్తున్నారని దుయ్యబట్టారు. ఎమ్మెల్సీ కోదండరామ్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ మార్గంలోనే ఈ సమస్యలకూ పరిష్కారం దొరుకుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆపరేషన్ కగార్‌కు తమ పార్టీ వ్యతిరేకమని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ తెలిపారు. మానవ హక్కుల వేదిక కన్వీనర్ జీవన్‌కుమార్ మాట్లాడుతూ ఆపరేషన్ కగార్ నిలిపివేత కోరుతూ దేశంలోని ఆదివాసీ, దళిత, ప్రతిపక్ష ఎంపీలకు లేఖలు రాద్దామని ప్రతిపాదించగా, సభికులంతా అంగీకారం తెలిపారు. ఆపరేషన్ కగార్ నిలిపేయడంతోపాటు శాంతి చర్చలు జరుపాలని కోరుతూ 14న హైదరాబాద్‌లోని ఇందిరా పార్కు వద్ద మహా ధర్నా చేపట్టాలని వామపక్ష పార్టీల తీర్మానానికి కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల నేతలు మద్దతు ప్రకటించారు. ఈ సమావేశానికి హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ చంద్రకుమార్ అధ్యక్షత వహించారు.

### చితాభస్మాన్నీ ఇవ్వలేదు

నంబాల కేశవరావు మృతదేహం ఇవ్వడానికి నిరాకరించిన కేంద్రం.. చివరకు ఆయన చితాభస్మాన్ని కూడా కుటుంబ సభ్యులు తీసుకోవడాన్ని నిరాకరించడం అమానుషమని పూర్వ విప్లవ విద్యార్థుల వేదిక సదస్సులో పాల్గొన్న వక్తలు పేర్కొన్నారు. 'సాయుధ విప్లవ పోరాటం- శాంతి చర్చలు' అనే అంశంపై జరిగిన సదస్సును సామాజిక వేత్త ఆచార్య హరగోపాల్ ప్రారంభిస్తూ రాజ్యం హద్దులు దాటినప్పుడు పౌర సమాజం గళం విప్పాలని హితవు చెప్పారు.

# హనుమాండ్ల ఫ్యామిలీ చారిటబుల్ ట్రస్ట్ ఉచిత మెగా వైద్య శిబిరం

## ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి..



తొర్రూరు మండల కేంద్రంలో జెడ్పిహెచ్ఎస్ స్కూల్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన గ్రామీణ పేదలకు ఉచితంగా మెరుగైన వైద్య సేవలు అందించేందుకు హనుమాండ్ల ఫ్యామిలీ చారిటబుల్ ట్రస్టు అండగా ఉంటుందని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ట్రస్ట్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమండ్ల ఝాన్సీ లు అన్నారు. ఆదివారం పాలకుర్తి నియోజకవర్గం లోని మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో హనుమండ్ల ఫ్యామిలీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో హనుమకొండలోని అజర సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 30 ఏళ్లుగా పాలకుర్తి నియోజకవర్గం ప్రజల సేవలో హనుమాండ్ల ఫ్యామిలీ చారిటబుల్ ట్రస్ట్ పనిచేస్తుందని తెలిపారు. గ్రామీణ ప్రాంత పేదలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని దృఢ సంకల్పంతో తోరూరులో ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆసుపత్రిని నిర్మించామని అన్నారు. పేదల ఆరోగ్యమే లక్ష్యంగా చారిటబుల్ ట్రస్ట్ కృషి చేస్తుందని వివరించారు. వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని ముందస్తు చర్యల్లో భాగంగా సీజనల్ వ్యాధుల నివారణకు, కరోనా మహమ్మరిని కట్టడి చేసేందుకు, దీర్ఘకాలిక వ్యాధులను అంతమొందించేందుకు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు అండగా నిలిచేందుకు ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత మేఘ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. పాలకుర్తి నియోజకవర్గం అభివృద్ధి సంక్షేమంలో అగ్రభాగాన నిలిచేందుకు కృషి చేయడంతో పాటు పాలకుర్తి నియోజకవర్గం ప్రజలు ఆరోగ్యంగా ఉండాలనే దృఢ సంకల్పంతో వైద్యులు, అజర ఆసుపత్రి సహకారంతో ఉచిత మెగా వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి ప్రజలకు మెరుగైన వైద్య పరీక్షలు నిర్వహించామని తెలిపారు. వైద్య శిబిరంలో బిపి, షుగర్ లతోపాటు దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించడంలో ఉచిత మెగా వైద్య శిబిరం దోహదపడిందని తెలిపారు. ఆరోగ్యవంతమైన నియోజకవర్గంగా పాలకుర్తిని తీర్చి దిద్దుతామని ప్రజలకు భరోసా ఇచ్చారు. నియోజకవర్గంలోని ప్రజలు వైద్యుల సూచనలను పాటించి ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. నియోజకవర్గంలోని ప్రభుత్వ ఆసుపత్రులను అభివృద్ధి చేసేందుకు ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. తొర్రూరు పట్టణంలో వంద పడకల ఆసుపత్రి నిర్మాణంతోపాటు పాలకుర్తిలో 50 పడకల ఆసుపత్రి నిర్మాణం కోసం ప్రత్యేక దృష్టిని కేంద్రీకరిస్తూ సీఎం రేవంత్ రెడ్డి ద్వారా మంజూరు చేయించుకున్నామని తెలిపారు. ఉచిత మెగా వైద్య శిబిరానికి సహాయ సహకారాలు అందించిన అజారా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి యాజమాన్యంతో పాటు వైద్యులను అభినందించి, కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ బి శివ సుబ్రహ్మణ్యం, డాక్టర్ బి సత్య కిరణ్, డాక్టర్ సమర్థ రెడ్డి, డాక్టర్ వీరయ్య, డాక్టర్ నీరజ, డాక్టర్ మమత, డాక్టర్ యాదగిరి రెడ్డిలతో పాటు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# ప్రతిభ పాటవాలకు, శారీరక దృఢత్వానికి క్రీడలు ఎంతగానో దోహద పడుతాయి

## ఎంపీ రవిచంద్ర - కరాటే క్రీడాకారులతో ఉల్లాసంగా పాల్గొన్న ఎంపీ

**తొలి సమయం వరంగల్ జూన్1**

ఆటలు ఆడడం వల్ల శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసం, ఆరోగ్యం పెంపొందుతాయని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర చెప్పారు.ఎంపీ రవిచంద్ర తన తల్లిదండ్రులు స్వర్గీయ వద్దిరాజు నారాయణ-వెంకటనర్సమ్మల జ్ఞాపకార్థం ఖమ్మం వర్తక సంఘం ఆవరణలో ఆదివారం ఏర్పాటు చేసిన నేషనల్ ఛాంపియన్ షిప్ -2025 కరాటే పోటీలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర తన తల్లిదండ్రుల చిత్రపటానికి పూలదండ వేసి ఘనంగా నివాళులర్పించారు.ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ,కరాటేను కూడా క్రీడలలో భాగంగానే చూడాల్సి ఉంటుందని,ఇందులో బాగా రాణించి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో కూడా ఎంతో మంది కీర్తి గడించిన వారున్నారన్నారు.చదువుతో పాటు క్రీడల పట్ల ఆసక్తిని పెంచుకోవాలని,శ్రద్ధ చూపాలని, ఇందులో కూడా చక్కని భవిష్యత్తు ఉందని విద్యార్థులకు ఉద్బోధ చేశారు.ఖమ్మంకు చెందిన పోలీస్ అధికారి సాధుల సారంగపాణి కూతురు మేఘన షూటింగ్ లో విశేష ప్రతిభ కనబరుస్తూ జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పలు పతకాలు సాధించారని ఎంపీ రవిచంద్ర వివరించారు.మేఘన, సానియా మీర్జా,నిఖత్ జరీనా వంటి ప్రముఖ క్రీడాకారులను స్ఫూర్తిగా తీసుకుని బాలికలు ఆయా క్రీడల్లో రాణించాలని ఎంపీ రవిచంద్ర సలహానిచ్చారు.కరాటే నేర్చుకోవడం చాలా మంచిదని స్వీయరక్షణకు ఇది దోహదపడుతుందని చెప్పారు.కరాటేలో సుదీర్ఘ అనుభవం గడించిన, వివిధ పోటీలలో విశేష ప్రతిభ చూపి ఎన్నో మెడల్స్ సాధించిన జల్లెల శ్రీనివాసరావు సుమన్ షోటోకాన్ స్పోర్ట్స్ కరాటే-డూ అకాడమీ ఇండియా పేరుతో,మా




తల్లిదండ్రులు వద్దిరాజు నారాయణ-వెంకటనర్సమ్మల జ్ఞాపకార్థం ప్రతి ఏటా హైదరాబాద్, వరంగల్,ఖమ్మం నగరాలలో పోటీలు నిర్వహిస్తుండడం అభినందనీయమని ఎంపీ వద్దిరాజు చెప్పారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర బాలబాలికల కరాటే పోటీలను కొద్దిసేపు తిలకించి వారిని మరింత ఉత్సాహపరిచారు ,ప్రోత్సహించారు,పోటీలలో ప్రతిభ చూపిన వారికి మెడల్స్, సర్టిఫికెట్లు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో జడ్జి కే.మురళీమోహన్,సినీ హీరో రణధీర్,సినీ నిర్మాత తాజ్, ఖమ్మం ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు చిన్ని కృష్ణారావు, బీఆర్ఎస్ నాయకుడు తోట వీరభద్రం,పోలీస్ ఇన్స్పెక్టర్ స్వామి తదితర ప్రముఖులు పాల్గొని ప్రసంగించారు.

# ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**తొలి సమయం వరంగల్ జూన్ 1**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించా లని, ఇందుకోసం పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు.ఖిలా వరంగల్ లోని ఖుష్ మహల్ మైదానంలో ఆదివారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, డిప్యూటీ సిటీ పోలీస్ కమిషనర్ అంకిత్ కుమార్, అదనపు కలెక్టర్ సంధ్యారాణిలతో కలసి పరిశీలించారు. సభా వేదిక వివిధ శాఖల అభివృద్ధి కార్యక్రమాలపై చేసే ఏర్పాట్లను పరిశీలించి సమర్థవంతంగా నిర్వహించుటకు అధికారులకు పలు సూచనలు, సలహాలు చేశారు. అనంతరం అమరవీరుల స్థూపం వద్ద ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ పతాకం ఎగురవేయడానికి రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిధిగా హాజరవుతారని తెలిపారు.ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈఓ రామిరెడ్డి, గృహ నిర్మాణాల శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ గణపతి, ఆర్డీఓ సత్యపాల్ రెడ్డి, తహసిల్దార్ నాగేశ్వరరావు, మున్సిపల్ ఎం హెచ్ ఓ రాజేష్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# వైభవంగా ముగుసిన నాయిని 10 క్రికెట్ టోర్నమెంట్

## మొదటి విజేతగా కాజీపేట సురేష్ టీమ్,రెండో విజేతగా నిలిచిన అలంకార్ ఫిరోజ్ టీమ్

## విజేతలకు కప్ మరియు బహుమతులను అందించిన ఎమ్మెల్యే నాయిని

**తొలి సమయం వరంగల్ జూన్ 1**



నాయిని విశాల్ రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గడిచిన 14 రోజులుగా నిర్వహించిన NAINI T-10 లీగ్ ఫైనల్ మ్యాచ్ సందర్భంగా ముఖ్య అతిథులుగా పాల్గొన్న వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి.14 రోజుల పాటు నిర్వహించిన ఈ క్రికెట్ పోటీలలో మొత్తంగా 176 టీమ్ లు పాల్గొన్నాయని గెలిచిన వారిని ఓడిన టీమ్ సభ్యులు స్ఫూర్తిగా తీసుకుని ముందుకు వెళ్లాలని ఎమ్మెల్యే నాయిని కోరారు .రాజకీ యాలకు అతీతంగా ఈ టోర్నమెంట్ రెండో సీజన్ ను విజయవంతంగా నిర్వహించామని,పాల్గొన్న ప్రతి ఒక్కరు విజేతలుగా నిలిచారని అన్నారు.నేడు జరిగిన ఈ కార్యక్రమం ద్వారా నాయిని విశాల్ రెడ్డి ఆత్మకు శాంతి కలుగుతుందని అన్నారు.ఎలాంటి అవాంతరాలు లేకుండా బడిన టీమ్ నాయిని నిర్వాహక బృందాన్ని ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని అభినందిం చారు.ఫైనల్ లో తలపడిన రెండు జట్లు అలంకార్ ఫిరోజ్ మరియు కాజీపేట సురేష్ ల మధ్య జరిగిన మ్యాచ్ కాజీపేట సురేష్ టీమ్ ప్రథమ స్థానంలో నిలిచి కప్ తో పాటు రూ.100000/- ల బహుమానం ఎమ్మెల్యే చేతుల మీదుగా అందుకున్నారు.రెండో విజేతగా నిలిచిన అలంకార్ ఫిరోజ్ టీమ్ కప్ మరియు రూ.50000/-ల బహుమతిని అందజేశారు.ఈ కార్యక్రమలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కుమార్తె అల్లుడు శ్రీమతి డా.గోదా విష్ణు వర్ధన్ రెడ్డి మరియు ప్రజా ప్రతినిధులు,పార్టీ నాయకులు,క్రీడాభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ వద్దిరాజు ఉత్తమ విద్యార్థిని శార్వాణికి సత్కారం



**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూన్ 1**

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఉత్తమ విద్యార్థిని శార్వాణిని శాలువాతో సత్కరించారు.కొత్తగూడెం రామవరం 2 ఇంక్లైన్ వ్యాస్తవ్యులు, బీఆర్ఎస్ కు చెందిన తమ్మిశెట్టి రమేష్-నాగమణి దంపతుల కూతురు శార్వాణి ఇంటర్మీడియట్ ఏంపీసీ ప్రథమ సంవత్సరం పరీక్షల్లో 470 మార్కులకు గాను 460 మార్కులు సాధించి అత్యుత్తమ ప్రతిభ కనబర్చారు.కాగా, రమేష్ తన కూతురు శార్వాణిని వెంట తీసుకుని విద్యానగర్ వార్డ్ మెంబర్, ఆప్తమిత్రుడు గజ్జెల కృష్ణమూర్తితో పాటు ఎంపీ రవిచంద్రను ఆదివారం ఖమ్మంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా శార్వాణి సాధించిన మార్కుల గురించి ఎంపీ రవిచంద్ర తెలుసుకుని ఆమెను హృదయపూర్వకంగా అభినందిస్తూ శాలువాతో సత్కరించి ఆశీర్వదించారు.ఆ తర్వాత రమేష్, కృష్ణమూర్తిలు ఎంపీ వద్దిరాజును శాలువాతో సన్మానించారు.

# కొమురవెల్లి దేవస్థానానికి లక్షా నూట పదహారు రూపాయలు విరాళం అందించిన అముర వేణు

**బచ్చన్నపేట జూన్ 1 తొలి సమయం న్యూస్**



జనగామ జిల్లా, బచ్చన్నపేట మండలం, తమ్మడపల్లి గ్రామానికి చెందిన సామాజికవేత్త, యువ నాయకుడు అముర వేణు దైవ భక్తి చాటుకున్నారు. అముర వేణు వారి కుటుంబం తో కలిసి శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామిని దర్శించుకొని స్వామి వారి సేవ లో లక్షా నూట పదహారు రూపాయలు విరాళం గా సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనుకున్న మొక్కులు తీర్చే కొమురవెల్లి మల్లన్న గుడి కి దైవభక్తితో లక్ష రూపాయలు విరాళంగా అందించడం సంతోషంగా ఉందని తెలియజేశారు. తన వంతు సాయంగా గ్రామంలో, మండలంలో ప్రజలకు సేవ చేయడం సంతోషంగా ఉందని రానున్న రోజుల్లో దైవం కల్పించిన దానిలో తన వంతుగా ప్రజలకు ఎంతో సహాయపడతానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు అమురా రాజయ్య అనసూయ, ఇవోఅన్నపూర్ణ, బుద్ధి శ్రీనివాస్,ప్రధాన అర్చకులు మల్లికార్జున్ , యువ నాయకుడు పద్మ అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన వస్త్రాలంకరణ మహోత్సవం

## చిన్నారులను ఆశీర్వదించిన మాజీమంత్రి డి ఎస్ రెడ్యా నాయక్



**తొలి సమయం దంతాలపల్లి జూన్ 1**

దంతాలపల్లి మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన నల్ల మోహన్ పిల్లలు నితిష్క, అక్షయ, అభినవ్ లకు నూతన పట్టు వస్త్రాలంకరణ వేడుక జరిగినది. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి డిఎస్ రెడ్యా నాయక్ ముఖ్య అతిథిగా హాజరై చిన్నారులను ఆశీర్వదించాడు. ఈ కార్యక్రమంలో ఓలాద్రి మల్లారెడ్డి వెంకటరెడ్డి రాము గౌడ్ యాకన్న ఆది మల్లయ్య ఆది వెంకన్న సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్: నిషేధిత గుట్కా స్వాధీనం



**తొలి సమయం వరంగల్ జూన్ 1**

వరంగల్ నగరంలో గుట్కా స్థావరంపై టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించారు. మట్టెవాడకు చెందిన ఓ వ్యక్తి నిషేధిత గుట్కా విక్రయిస్తున్నాడనే సమాచారం మేరకు శనివారం టాస్క్ ఫోర్స్ పోలీసులు తనిఖీ చేశారు. సుమారు రూ.4,64,000 విలువైన గుట్కా, తంబాకు స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు చెప్పారు.ఎవరైనా గుట్కా విక్రయిస్తే కఠిన చర్యలు ఉంటాయని ఏసీపీ మధుసూదన్ హెచ్చరించారు.

# తన ప్రాణ స్నేహితుడు దేశినేని హనుమంతరావు

## భౌతిక కాయానికి పూలామాల వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే

### అంతిమయాత్ర మొదలు అంత్యక్రియల పూర్తి వరకు అక్కడే ఉన్న ఎమ్మెల్యే, ఎంపీ



**తొలి సమయం వరంగల్ జూన్ 1**

సీనియర్ నాయకులు దేశినేని హనుమంతరావు భౌతిక కాయానికి వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య - డాక్టర్ నజీర్, మాజీ ఉపముఖ్యమంత్రి స్టేషన్ ఘనాపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి పూలమాల వేసి నివాళులు అర్పించారు. తన ప్రాణ స్నేహితుడి అంతిమయాత్రలో పాల్గొని పాడె మోశారు. బరువెక్కిన హృదయంతో ఎమ్మెల్యే కడియం శ్రీహరి హనుమంతరావుకి చివరి వీడ్కోలు పలికారు. తనకు అత్యంత సన్నిహితుడైన హనుమంతరావుని కోల్పోవడం బాధాకరమని అన్నారు.నిత్యం నా శ్రేయస్సు కోసం ఆలోచించే సన్నిహితుని మరణం నాకు వ్యక్తిగతంగా తీరనిలోటని అన్నారు.అనంతరం హనుమంతరావు కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే ఓదార్చి, వారికి ధైర్యం చెప్పారు. వారి కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా అండగా ఉంటానని ఎమ్మెల్యే తెలియజేశారు.హనుమంతరావు అంతిమయాత్రలో పాల్గొన్న ఎంపీ భావోద్వేగానికి లోనయ్యారు. అత్యంత ఆప్తులైన హనుమంతరావు మరణం తమ కుటుంబానికి తీరానికి లోటన్నారు. హనుమంతరావు అంతిమయాత్రలో ఎంపీ ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఫిట్ ఇండియా సండేస్ ఆన్ సైకిల్- వరల్డ్ బైస్కిల్ డే

**తొలి సమయం వరంగల్ జూన్ 1**

ఆయోజకులు మై భారత్ సంస్థ, భారత ప్రభుత్వం వారి ఆధ్వర్యంలో మరియు ఏజే పెడల్స్, ట్రైసిటీ రైడర్స్ అసోసియేషన్హనుమకొండలో ఫిట్నెస్కు ప్రోత్సాహం సైకిల్ ర్యాలీ విజయవంతంహనుమకొండ నగరంలో ఈరోజు ఉదయం కేంద్ర యువజన వ్యవహారాలు మరియు క్రీడామంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం వారి మైభారత్ సంస్థ ఆధ్వర్యంలో మరియు ఏజే పెడల్స్ అండ్ ట్రై సిటీ రైడర్స్ వారి అనుసంధానంతో "ఫిట్ ఇండియా %-% సండేస్ ఆన్ సైకిల్" కార్యక్రమం భాగంగా సైకిల్ ర్యాలీ నిర్వహించబడింది. ఈ ర్యాలీని మై భారత్, ఏజే పెడల్స్, ట్రైసిటీ రైడర్స్ అసోసియేషన్ సంయుక్తంగా నిర్వహించాయి. హంటర్ రోడ్ నుండి మై భారత్ సంస్థ డిప్యూటీ డైరెక్టర్ చింతల అన్వేష్ వారి సమక్షంలో ప్రారంభమైన ఈ ర్యాలీ నగర సర్క్యూట్లో సాగింది.ఈ కార్యక్రమంలో విద్యార్థులు, యువత, సైక్లింగ్ ప్రేమికులు, ఆరోగ్య కార్యకర్తలు, స్థానిక ప్రజలు, మరియు ఎన్ఎస్ఎస్ కిట్స్ , వరంగల్ విద్యార్థులు, అలాగే ట్రైసిటీ రైడర్స్ అసోసియేషన్ నుండి చంద్రశేఖర్ గారు, ఏజే పెడల్స్ నుండి జయంత్, అవినాష్, నిఖిలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు సుమారు 100 మంది సైక్లిస్టులు ఈ ర్యాలీలో పాల్గొని, ఆరోగ్యపరమైన జీవనశైలిని ప్రోత్సహించారు.ఈ ర్యాలీ ప్రధానంగా ప్రజల్లో ఆరోగ్యపరమైన అలవాట్లను పెంపొందించడం, సైక్లింగ్ ద్వారా శారీరక దృఢత్వాన్ని సాధించడం, మరియు పర్యావరణ పరిరక్షణకు తోడ్పడడం లక్ష్యంగా నిర్వహించబడింది. జిల్లా యువజన అధికారి అన్వేష్ చింతల గారు




మాట్లాడుతూ, "ఇలాంటి కార్యక్రమాలు యువతలో ఆరోగ్యపరమైన అలవాట్లను పెంపొందించడంలో దోహదపడతాయి. ప్రతి ఒక్కరూ వారంలో కనీసం ఒకరోజు సైక్లింగ్ చేయాలని నేను కోరుకుంటున్నాను" అన్నారు.మై భారత్ సంస్థ యువతలో దేశభక్తి, ఆరోగ్యపరమైన జీవనశైలి, మరియు సామాజిక బాధ్యతలను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తోంది. ఏజే పెడల్స్ మరియు ట్రైసిటీ రైడర్స్ అసోసియేషన్ సైక్లింగ్ ప్రోత్సాహానికి కృషి చేస్తున్నారు.ఈ ర్యాలీ విజయవంతంగా నిర్వహించబడిన నేపథ్యంలో, భవిష్యత్తులో మరిన్ని ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించాలని నిర్వాహకులు భావిస్తున్నారు. సైక్లింగ్ ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవడం, పర్యావరణాన్ని పరిరక్షించడం, మరియు సామాజిక చైతన్యాన్ని పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకున్నారు.

# తెలంగాణ కోసం కొట్లాడినోడు కేసీఆర్

### కేసీఆర్ సచ్చుడో తెలంగాణ వచ్చుడో అని తెగించినోడు మా నాయకుడు

### ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ శాసనసభ్యులు, భారత రాష్ట్ర సమితి పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్

**తొలి సమయం వరంగల్ జూన్ 1**

బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయంలో ఆయన ఆదివారం రోజున మీడియాతో మాట్లాడారు.ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనే ధ్యేయంగా ఏర్పడిన పార్టీ నాటి టీఆర్ఎస్ నేటి బీఆర్ఎస్ పార్టీకేసీఆర్, తెలంగాణ రాష్ట్ర ప్రజల ఉద్యమ ఫలితమే స్వరాష్ట్రంకేసీఆర్ది తెలంగాణ ప్రజలది పేగుబంధం విడదీయలేని అనుబంధం సకల జనులను ఏకం చేసి గమ్యాన్ని ముద్దాడిన మహానాయకుడు కేసీఆర్.14 ఏండ్ల పాటు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటే లక్ష్యంగా పోరాడిన యోధుడు కేసీఆర్ సాధించిన తెలంగాణను 10 ఏండ్లలో దేశంలోనే అగ్రభాగన నిలిపిన గొప్ప పరిపాలన దక్షుడు కేసీఆర్ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేందుకు 420 హామీలు, 6 గ్యారెంటీలు ఇచ్చింది. కానీ ఈ 18 నెలల కాలంలో ఏ ఒక్క హామీని పూర్తి స్థాయిలో అమలు చేసిన పాపాన పోలేదు కాంగ్రెస్ హామీలు అన్ని అమలు చేసే వరకు పోరాడుతాం కాంగ్రెస్ హయాంలో అన్ని వర్గాలకు అన్యాయం జరుగుతోంది.తెలంగాణకు ద్రోహం చేసింది, దగా చేసింది కాంగ్రెస్ పార్టీ ప్రజలందరు ఇప్పుడు కేసీఆర్ గారి నాయకత్వాన్ని కోరుకుంటున్నారుగాంధీ, అంబేద్కర్ మార్గాల్లో నాడు ఉద్యమాన్ని, ఆ తరువాత ప్రభుత్వాన్ని కేసీఆర్ నడిపారుకేసీఆర్ హయాంలో సంక్షేమం - అభివృద్ధి రెండే జెండాగా ముందుకుపోవడం జరిగిందిబీజేపీ పార్టీ తెలంగాణకు తీరని అన్యాయం చేసింది.బీజేపీ 10 ఏండ్ల పాలనలో ఏ నాడు ప్రత్యేక నిధులు మంజూరు చేసిన పాపాన పోలదు తెలంగాణను దగా చేస్తున్న పార్టీ బీజేపీ పార్టీవిభజన చట్టంలోని హామీలను కూడా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అమలు చేయకుండా తుంగలో తొక్కింది 8 మంది బీజేపీ పార్లమెంట్ సభ్యులు తెలంగాణకు తెచ్చిన నిధులు ఏమీ లేవుకాంగ్రెస్, బీజేపీ పార్టీ లు తెలంగాణ ప్రజలను మోసం చేశాయి, దగా చేశాయిఘనంగా రాష్ట్ర అవతరణ వేడుకలు నిర్వహించుకుందాం.ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ





శాసనసభ్యులు, భారత రాష్ట్ర సమితి పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ .తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకలను జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించనున్నామని ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ శాసనసభ్యులు, భారత రాష్ట్ర సమితి పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ తెలిపారు.గ్రామగ్రామాన జాతీయ జెండాతో పాటు పార్టీ జెండాను ఎగరేవేయాలని, కేసీఆర్ చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించాలని కోరారు. మోసపూరిత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరును ప్రజల్లోనే ఎండగట్టాలని పిలుపునిచ్చారు. బాలసముద్రంలోని భారత రాష్ట్ర సమితి పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయంలో రేపు అనగా 02-06-2025 సోమవారం రోజున ఉదయం 9 గంటలకు తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకలను నిర్వహించనున్నట్లు, కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ రాజ్యసభ సభ్యులు కెప్టెన్ లక్ష్మీకాంత రావు హాజరవుతారని తెలిపారు.పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున హాజరుకావాలని కోరారు.

## కాల్ సెంటర్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**తొలి సమయం వరంగల్ జూన్ 1**

జిల్లాలో ధాన్యం కొనుగోలులో ఉత్పన్నమయ్యే సమస్యల సత్వర పరిష్కారానికి ఏర్పాటుచేసిన కాల్ సెంటర్ ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు.ఆదివారం జిల్లా కలెక్టరేట్ లో నిర్వహిస్తున్న కాల్ సెంటర్ ను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి టోల్ ఫ్రీ నెంబర్ కు రైతుల నుండి వచ్చిన ఫిర్యాదుల నమోదు రిజిస్టర్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏ ఏ సమస్యలపై రైతులు ఫిర్యాదులు చేశారు, పరిష్కార వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. రైతులు ధాన్యానికి కొనుగోలుకు సంబంధించి కాల్ సెంటర్ కుమే 21వ తేదీ నుండి నేటి వరకు మొత్తం 20 ఫిర్యాదులు రాగా పరిష్కార నిమిత్తం సంబంధిత అధికారులకు పంపడం జరిగిందని సిబ్బంది కలెక్టర్ కు



తెలిపారు.ఈ సందర్భంగా కాల్ సెంటర్ ఫిర్యాదు రిజిస్టర్ లో నమోదై ఉన్న చెన్నారావుపేట మండలం సూరిపల్లి రైతు చంద్రశేఖర్ తో, పర్వతగిరి మండల రైతు మధు తో కలెక్టర్ నేరుగా ఫోన్ లో సంభాషించి సమస్య పరిష్కారం కావడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతుల సౌకర్యం కోసం ఏర్పాటుచేసిన ఈ కాల్ సెంటర్ టోల్ ఫ్రీ .18004253424 నెంబర్ ను సద్వినియోగం చేసుకోని ధాన్యం కొనుగోలు ప్రక్రియ, ధాన్యం సేకరణ, రవాణా, మద్దతు ధర,తదితర సమస్యలను పరిష్కరించుకోవాలని కలెక్టర్ కోరారు.

## శాంతి భద్రతల పరిరక్షణ కై పోలీస్ కవాతు వరంగల్ ఏసీపీ నందిరాం నాయక్



**తొలి సమయం వరంగల్ జూన్ 1**

వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు శాంతి భద్రతల పరిరక్షణ కోసం మేమున్నామంటూ ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ కవాతు నిర్వహిస్తున్నామని వరంగల్ ఏసీపీ నందిరాం నాయక్ తెలిపారు. ఈ మేరకు వరంగల్ సబ్ డివిజన్ పరిధిలో వివిధ పోలీసు బలగాల ఆధ్వర్యంలో వరంగల్ నగర కేంద్రంలో ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ కవాతు చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఏసీపీ నందిరాం నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొన్ని జెండా ఊపి కవాతు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, ఇన్స్పెక్టర్ లు తుమ్మ గోపిరెడ్డి, షకూర్ లతో పాటు ఎస్. ఐ లు ఇతర పోలీస్ సిబ్బంది, పాల్గొన్నారు.

## రాజగోపాల్ రెడ్డిని కలిసిన నూకల బాల్ రెడ్డి

### రాజగోపాల్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నూకల బాల్ రెడ్డి

**బచ్చన్నపేట జూన్ 1 తొలి సమయం న్యూస్**



భువనగిరి మాజీ ఎంపీ , మునుగోడు ఎమ్మెల్యే డైనమిక్ లీడర్ ప్రజా బాంధవుడు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి జన్మదిన సందర్భంగా మునుగోడులో జరుగుతున్న వేడుకలలో బచ్చన్నపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. వారిని శాలువలతో సన్మానించి పుష్పగుచ్ఛం అందించారు. ఇలాంటి జన్మదిన వేడుకలు ఇంకా ఎన్నెన్నో జరుపుకోవాలని వారు కోరారు. వారి హాయంలో జనగామ ప్రాంతం అభివృద్ధి చెందిందని తెలియజేశారు. వారికి మంత్రి పదవి రావాలని ఆ దేవుని కోరుకున్నట్లుగా తెలియజేశారు.

## ధాన్యం సేకరణ ఇందిరమ్మ ఇల్లు భూభారతి రెవెన్యూ సదస్సులపై రివ్యూ మీటింగ్

### ముఖ్యఅతిథిగా పాల్గొన్న మెదక్ జిల్లా ఇంచార్జ్ అటవీ పర్యావరణ దేవదాయ ధర్మదాయ శాఖ మంత్రి కొండా సురేఖ




**తొలి సమయం వరంగల్ జూన్ 1**

ఉమ్మడి మెదక్ జిల్లాలో ధాన్యం సేకరణ, ఇందిరమ్మ ఇల్లు, భూ భారతి రెవెన్యూ సదస్సులపై స్థానిక మంత్రి,దామోదర రాజనర్సింహతో పాటు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్చార్జి అటవీ,పర్యావరణ,దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు శ్రీమతి కొండా సురేఖ గత 10 ఏండ్ల పాలనకు భిన్నంగా ఈ ప్రజా ప్రభుత్వంలో జిల్లా కలెక్టర్లతో సహా అధికారుల%శీ%తా ప్రజలు, రైతుల వద్దకు వెళ్లి సమస్యలు తీర్చడమంటే ప్రజా పాలనకి నిలువెత్తు నిదర్శనం.ఇటు ఇందిరమ్మ ఇండ్లతో పాటు జిల్లాలో ఇతర అంశాలపై చర్చించి, అధికారులకు పలు ఆదేశాలు ఇవ్వటం జరిగింది.

## మెట్ల బావి ధన మైసమ్మ దేవి దేవాలయంలో ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా



**తొలి సమయం వరంగల్ జూన్ 1**

ఈరోజు 34 డివిజన్లోని మెట్ల బావి ధన మైసమ్మ దేవి దేవాలయంలో ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్న వరంగల్ తూర్పు మాజీ శాసనసభ్యులు నన్నపునేని నరేందర్,వాణి దంపతులు అనంతరం అమ్మవారి శోభాయాత్రలో పాల్గొనడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు వరంగల్ తూర్పు మాజీ ప్రజా ప్రతినిధులు మరియు ప్రతినిధులు మరియు భక్తులు పాల్గొన్నారు

## ప్రధాన రహదారి అంతా గుంతల మయం

### -ప్రాణాలు అరచేతిలో ప్రయాణం



**తొలిసమయం, ఇల్లందు.జూన్, 01.**
ఇల్లందు– ఖమ్మం ప్రధాన రహదారి అయిన లలితాపురం దగ్గర్లో ఉన్న ప్రధాన రహదారి అంతా గుంతల మయం..వచ్చి పోయే వాహన దారులంతా ఆ మోకాళ్ళ లోతు గుంతల్లో వాహనాలు నడపాలంటే ఇబ్బందులు పడుతున్నారు. దాంతోపాటు వర్షం పడటం వలన ఎక్కడ జారిపడతారేమో అని బయోందనలకు గురవుతున్నారు. ఆర్ అండ్ బి అధికారులు మాత్రం పట్టించుకోని వైనం.ప్రతి సంవత్సరం చాలా మంది వాహన దారులు ఆ ప్రాంతం లో ప్రమాదాలకు గురైతున్నారు. కనీసం ఇల్లందు అధికారులైన పట్టించుకోని ఆ గుంతలను పూడ్చాలని వాహనదారులు కోరుకుంటున్నారు...

## రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు, జిల్లా కలెక్టరేట్ కార్యాలయం సిద్ధం




**తొలి సమయం, మహబూబాబాద్ మే 2:**
రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు, జిల్లా కలెక్టరేట్ కార్యాలయం సర్వం సిద్ధం అయ్యింది గతం కంటే ఈ అవతరణ వేడుకకు కలక్టరేట్ కార్యాలయం అత్యంత వైభ వంగా ముస్తాబు కావడం ప్రత్యేకతను సంతరించు కున్నది అనేది గమనార్హం

## తొర్రూరులో భారీ మొత్తంలో పచ్చి ఎరువు (పచిరోట్ట విత్తనాలు) స్వాధీనం

**తొలి సమయం తొర్రూరు జూన్ 1**





01.06.2025న తొర్రూరులోని చదలవాడ ఉపేందర్ అనే వ్యక్తి వ్యవసాయ సంస్థల నుండి అక్రమ మార్గాల ద్వారా పచ్చి రొట్ట ఎరువు విత్తనాలు సేకరించి రైతులకు సబ్సిడీ ఆధారంగా పంపిణీ చేయడానికి ఉద్దేశించినట్లు మరియు వాటిని బ్లాక్ మార్కెట్ మళ్లిస్తున్నట్లు సమాచారం అందడంతో తొర్రూరు స్థానిక పోలీసులు దర్యాప్తు చేపట్టారు.ఆ మేరకు తొర్రూర్ పోలీసులు తొర్రూర్లోని చదలవాడ ఉపేందర్ ఇంటికి వెళ్లి 106 బస్తాల పచ్చి రొట్ట ఎరువు విత్తనాలు (ఒక్కొక్కటి దాదాపు 60 కిలోల బరువు ఉంటుంది) మొత్తం సుమారు 63 క్వింటాళ్ల బరువును స్వాదీనం చేసుకున్నారు. మార్కెట్ విలువ సుమారు రూ.4.5 లక్షలు. వారు రెండు ట్రాలీ ఆటోలలో పంపిణీ చేయడానికి సిద్ధంగా ఉన్నారు 1) TS 29 PA 7225 అహిక్ లేలాండ్ (దోస్త్ ప్లస్) డ్రైవర్ బుక్య వీరన్నతో పాటు, 2) TS 24 1 2001 అశోక్ లేలాండ్ (దోస్త్ LS) డ్రైవర్ బానోత్ సురేష్తో పాటు.ఇంకా, అతను ఇట్టి విత్తనాలను తరిగొప్పుల ఆగ్రోస్ రైతు సేవా కేంద్రం అనే సురేష్ మరియు బచ్చన్నపేట ఆగ్రోస్ రైతు సేవా కేంద్రం అనే శ్రీనివాస్ రెడ్డి నుండి తక్కువ దరకు అంటే క్వింటాలుకు 8000/0 కి కొనుగోలు చేస్తున్నాడు. మరియు దానిని నరసరావుపేటలోని శేషాద్రి అనే వ్యక్తికి క్వింటాలుకు 12,000/- కి ఎక్కువ ధరకు విక్రయిస్తున్నాడు.దీనికి సంబంధించి పీఎస్ తొర్రూర్లోని EC Act లోని Cr. No. 162/2025 ఖ/o 318(4), 316(2) BNS 2 నమోదు చేయబడింది మరియు దర్యాప్తు పురోగతిలో ఉంది. 5 7 5

**స్వాధీనం వివరాలు:**

1) 106 బ్యాగులు (ఒక్కొక్కటి 60 కిలోల బరువు) పచ్చి రొట్ట ఎరువువిత్తనాలుజి2) 49 ఖాళీ సంచులు (30 కిలోలు, ప్రభుత్వం జారీ చేసింది)

3) 1) టిఎస్ 29 పిఎ 7225 ( )4) 2) టిఎస్ 24 టి 2001 (ఎల్ఎస్) కస్టడీలో ఉన్న నిందితులు:1) చదలవాడ ఉపేందర్, తొర్రూరు2) శ్రీనివాస్ రెడ్డి, ఏజెంట్, ఆగ్రో రైతు సేవా కేంద్రం, బచ్చన్నపేట) సురేష్, ఏజెంట్, ఆగ్రోస్ రైతు సేవా కేంద్రం, తరిగొప్పుల4) బుక్య వీరన్న డ్రైవర్5) బానోత్ సురేష్, డ్రైవర్

నిందితుడు శేషాద్రి (రిసీవర్) ను పట్టుకోవడానికి ప్రయత్నాలు కొనసాగుతున్నాయిఎస్.పి. మహబూబాబాద్ తొర్రూర్ పోలీసులు, ముఖ్యంగా ఎస్.ఐ ఉపేందర్ చేసిన మంచి పనిని అభినందించారు.

## తెలంగాణ రాష్ట్ర సాధనలో పాల్గొన్న పోరాట యోధులకు,

# తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు

### ఎంపీ రవిచంద్ర - ముఖ్యంగా తెలంగాణ రాష్ట్ర అమరవీరులకు నా జోహార్లు జై తెలంగాణ

**తొలి సమయం వరంగల్ జూన్ 1**



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర అన్ని వర్గాల ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ప్రజలకు అన్ని రంగాలలో కొనసాగుతున్న అన్యాయాలను చూసి సహించలేక తమ నాయకుడు కల్వకుంట్ల చంద్రశేఖర రావు డిప్యూటీ స్పీకర్ పదవిని త్యజించి 2001లో టీఆర్ఎస్ స్థాపించారన్నారు. మహాత్మాగాంధీ చూపిన అహింసా మార్గాన్ని కేసీఆర్ అనుసరించి మహోద్యమాన్ని నిర్మించారని ,తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి ప్రజల చిరకాల ఆకాంక్షను సాకారం చేశారని ఒక ప్రకటనలో ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు.అభివృద్ధి,సంక్షేమం రెండు కండ్లుగా మహానేత కేసీఆర్ పదేళ్ల సుపరిపాలనలో అన్ని వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో జీవించారన్నారు.పాతబడిపోయిన రాష్ట్ర ప్రధాన పరిపాలనా కేంద్రం సచివాలయాన్ని అధునాతనంగా, అద్భుతంగా కట్టించి, దానికి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పేరు పెట్టడం జరిగిందన్నారు.నగరం నడిబొడ్డున, సచివాలయానికి సమీపాన 125 అడుగుల మహనీయులు అంబేద్కర్ విగ్రహాన్ని కేసీఆర్ నెలకొల్పడాన్ని ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర గుర్తు చేశారు.నేరాలను అరికట్టేందుకు,ప్రజల భద్రతకు అధునాతన సాంకేతిక విలువలతో కూడిన పోలీస్ కమాండ్ కంట్రోల్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.హైదరాబాద్ మహానగరంలో వాహనాల రాకపోకలు సజావుగా ముందుకు సాగేందుకు గాను పలు ఫ్లైఓవర్స్,అండర్ పాసులు నిర్మించారని తెలిపారు.కేసీఆర్ నాయకత్వాన సుస్థిరమైన పాలన కొనసాగుతుండడం, శాంతిభద్రతలు సజావుగా ఉండడం, సరళమైన విధానాలతో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు తరలివచ్చాయని, అమెజాన్, గూగుల్,మైక్రోసాఫ్ట్, ఆపిల్,ఉబెర్, ఇన్ఫోసిస్ తదితర బహుళజాతి సంస్థలు పెద్ద ఎత్తున పెట్టుబడులు పెట్టాయని ఎంపీ రవిచంద్ర చెప్పారు.రాష్ట్రంలో కొత్తగా 23 జిల్లాలను ఏర్పర్చి ప్రభుత్వ శాఖలన్నింటిని ఒకేచోట చేరుస్తూ కలెక్టరేట్లను కట్టించారని, వైద్య, నర్సింగ్ కళాశాలలను ప్రారంభించారని ఎంపీ వద్దిరాజు కొనియాడారు.మహానేత కేసీఆర్ కాళేశ్వరం ఎత్తిపోతల పథకానికి రూపకల్పన చేసి మూడేళ్ల స్వల్ప కాలంలోనే పూర్తి గావించి సుమారు 2,45,000 ఎకరాలకు సాగునీళ్లను సమృద్ధిగా అందించి తెలంగాణను సస్యశ్యామలంగా, అన్నపూర్ణగా తీర్చిదిద్దారని పేర్కొన్నారు.ఇక సంక్షేమం విషయానికొస్తే, కేసీఆర్ పేద బడుగు బలహీన వర్గాల వారందరికి మేలు జరిగేలా పథకాలు, కార్యక్రమాలు ప్రవేశపెట్టి విజయవంతంగా అమలుపర్చారని ఎంపీ రవిచంద్ర చెప్పారు.అన్ని వర్గాల పిల్లలకు ఇంగ్లీష్ మీడియంలో నాణ్యతా ప్రమాణాలతో కూడిన ఉచిత విద్యనందించేందుకు 1104 గురుకులాలను నడిపించిన గొప్ప పాలనాదక్షులు కేసీఆర్ అని పేర్కొన్నారు.విదేశాలలో ఉన్నత విద్యను అభ్యసించాలనుకునే యువత కోసం ఓవర్సీస్ పథకాన్ని ప్రవేశపెట్టి 20లక్షల చొప్పున ఉచితంగా సాయమందించారని ఎంపీ రవిచంద్ర తెలిపారు. వృద్ధాప్య,వితంతు,గీత ,నేత,బీడీ కార్మికులు, వికలాంగులకు పింఛన్ సాయాన్ని పెంచారని, కళ్యాణలక్ష్మీ,షాదీ ముబారక్ పథకాలు తెచ్చి పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు రూ.1,00,116 ఉచితంగా అందించారన్నారు.మాతా శిశు సంరక్షణకు కేసీఆర్ కిట్,అమ్మ ఒడి కార్యక్రమాలు,అంగన్ వాడీల ద్వారా, ప్రభుత్వ పాఠశాలల్లో పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందించారని ఎంపీ వద్దిరాజు వివరించారు.ఇదంతా కూడా ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు, సుదీర్ఘ రాజకీయ,పాలనానుభవం కలిగిన కేసీఆర్ తోనే సాధ్యమయిందని ఎంపీ రవిచంద్ర స్పష్టం చేశారు ముఖ్యంగా 2 కోట్ల 45లక్షలకు పైగా ఎకరాలకు సమృద్ధిగా సాగునీరందించి తెలంగాణను సస్యశ్యామలమైన అన్నపూర్ణగా తీర్చిదిద్దారని తెలియజేస్తూ రాష్ట్ర వ్యవస్థాపన దినోత్సవం సందర్భంగా కేసీఆర్ సుపరిపాలనను మరోసారి గుర్తు చేస్తూ తెలంగాణ వాసులు,దేశవిదేశాలలో నివసిస్తున్న,స్థిరపడిన తెలంగాణ బిడ్డలందరికి ఎంపీ వద్దిరాజు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

# కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

### జూలై 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

### ఐఎఫ్ టి యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాస్




**తొలిసమయం, ఇల్లందు.జూన్, 01.**
కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని ఐఎఫ్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఆదివారం ఇల్లందు ఐఎఫ్టియు కార్యాలయంలో సంఘం జిల్లా అధ్యక్షులు కొక్కు సారంగపాణి అధ్యక్షతన నిర్వహించిన ఐఎఫ్టియు జిల్లా కమిటీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.కేంద్రంలో మతోన్మాద బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీల ప్రయోజనాల కొరకు కార్మికుల శ్రమను మరింత దోచిపెట్టినందుకు కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లను తీసుకురావడం దుర్మార్గమైందని అన్నారు.అసంఘటిత కార్మికులకు సంక్షేమ బోర్డు,సామాజిక భద్రత,చట్టబద్ధ హక్కులు కల్పించాలని,కనీస వేతనం నెలకు26వేల రూపాయలు ఇవ్వాలని,కాంట్రాక్ట్, అవుట్సోర్సింగ్,స్కీం వర్కర్లందర్నీ పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు.ఈడిమాండ్ల పరిష్కారం కోసం జూలై 9న జాతీయ కార్మిక సంఘాల పిలుపుమేరకు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మికులు సంపూర్ణంగా పాల్గొని జయప్రదం చేయాలని ఐ.ఎఫ్.టి.యు పిలుపునిస్తుందని అన్నారు.ఈసమావేశంలో ఐఎఫ్టియు జిల్లా సహాయ కార్యదర్శులు ఎండి. రాసుద్దీన్,ఎన్.సంజీవ్, కొండపల్లి శ్రీనివాస్,ఉపాధ్యక్షులు తోడేటి నాగేశ్వరరావు,గౌని నాగేశ్వరరావు,డి.ప్రసాద్, నాయకులు కొప్పుల శ్రీనివాస్, యాసారపు వెంకన్న,గడ్డం నాగేష్,మంకెన వెంకటేశ్వర్లు, కే.వాసు,ఆదెర్ల అంజయ్య,రావూరి ఉపేందర్ రావు,తొగర సామేల్,రామిశెట్టి నరసింహారావు,ఎనగంటి రమేష్,ఏ.మంగీలాల్,కూరాకుల నరసింహారావు,డి. మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాకలో ఇసుక ర్యాంపులపై అక్రమ వసూళ్లు

### - లారీ డ్రైవర్ల ఆందోళన

**తొలిసమయం, ఇల్లందు.జూన్, 01.**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం పరిధిలోని మణుగూరు ఇసుక సొసైటీకి చెందిన అనంతారం, పద్మగూడెం ర్యాంపుల వద్ద రేసింగ్ కాంట్రాక్టర్ల అక్రమ వసూళ్లు కలకలం సృష్టిస్తున్నాయి. ఒక్కో లారీకి ?1500 నుంచి ?2000 వరకు వసూలు చేస్తున్నారని లారీ డ్రైవర్లు ఆరోపిస్తున్నారు.

**"డబ్బులు చెల్లించినా ఇసుక లోడింగ్ చేయడం లేదు.**

రోజులు గడుస్తున్నా, ఖర్చులు పెరుగుతున్నా పట్టించుకునే వారు లేరు," అంటూ వారం రోజులుగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న డ్రైవర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.వీరు చెబుతున్నదాని ప్రకారం, ప్రభుత్వం నిబంధనలు ఏర్పాటు చేసినా స్థానిక కాంట్రాక్టర్లు వాటిని పూర్తిగా లంగిస్తున్నారని, అధికారుల సానుభూతితోనే ఈ వ్యవస్థ నడుస్తుందని వారు ఆరోపిస్తున్నారు. పైగా వసూళ్లపై ఎవరు ప్రశ్నించినా వారికి ఇసుక ఇవ్వడం లేదంటూ భయభ్రాంతులకు గురవుతున్నారు.ఇసుక ర్యాంపుల వద్ద ఎలాంటి అన్యాయ వసూళ్లు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని లారీ యజమానులు, డ్రైవర్లు అధికారులను కోరుతున్నారు. ఈ ఘటనపై సంబంధిత శాఖలు స్పందించి, ఇసుక సరఫరా వ్యవస్థలో పారదర్శకత తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# రాష్ట్ర పోలీస్ శాఖ నుండి కఠిన సేవా పురస్కారం

### - గుండాల సి ఐ.లిడిగ రవీందర్



**తొలిసమయం, ఇల్లందు.జూన్, 01.**
(రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా భద్రాది కొత్తగూడెం జిల్లా చెందిన గుండాల సీఐ లిడిగ రవీందర్ గారికి రాష్ట్ర పోలీస్ శాఖ నుండి ...కఠిన సేవ.. పథకం ద్వారా పురస్కారం. మంచికి మారుపేరుగా జనం మనిషిగా. మచ్చలేని అధికారిగా రెండు సంవత్సరాలుగా గుండాల మండలంలో విధులు నిర్వహిస్తూ అందరి మన్నలను పొంది రేపు జరగనున్న రాష్ట్ర అవతరణ సందర్భంగా కఠిన సేవా పురస్కారం అందుకోనున్న గుండాల సిఐ సార్ కు అభినందనలు మునుముందు కూడా ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరుకుంటూ గుండాల గ్రామ ప్రజల తరపున ప్రత్యేక అభినందనలు

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS
H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST:MANDAL DIST: MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101